
LV Prasad Eye Institute

# వార్తలు @

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

డిసెంబర్ 2020

**స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనం ప్రపంచ అగ్ర 2% శాస్త్రవేత్తలలో ఎల్విపిఇఐనుంచి ఐదుగురిని పేర్కొన్నది:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100,000 మంది శాస్త్రవేత్తల డేటాబేస్‌లో ఎల్విపిఇఐ ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్తలలో ఐదుగురిని శ్రేణీకరించారు. డా గుళ్ళపల్లి ఎన్ రావు, ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్, డా సావిత్రి శర్మ మరియు ప్రొఫెసర్ జిల్ కిఫ్ (విజిటింగ్ ప్రొఫెసర్) 'ఆప్థల్మాలజీ' విభాగంలోని 2% అగ్ర శాస్త్రవేత్తలలో స్థానం పొందగా, డా ఎస్ శివాజీ ఈ జాబితాలో 'మైక్రోబయాలజీ' వర్గంలో పేర్కొనబడ్డారు. నేత్ర పరిశోధనలో భారతదేశంనుంచి అగ్రస్థానంలోని పదిమంది జాబితాలో సంస్థ ఆధిపత్యంలో ఉన్నది. డా రావు అగ్ర శాస్త్రవేత్తగా శ్రేణీకరించబడ్డారు.




## మరిన్ని ప్రశంసలు




2020వ సంవత్సరానికి ఉత్తమ ఆసుపత్రులకై ది వీక్-హంసా పరిశోధనా సర్వే ఎల్విపిఇఐ హైదరాబాద్, భువనేశ్వర్ మరియు విశాఖపట్టణంలను ఆఫ్థల్మాలజీ రంగంలో వరుసక్రమంగా రెండవ, పన్నెండవ మరియు పదిహేనవ స్థానాలలో శ్రేణీకరించింది.



**విశాఖపట్టణం ప్రాంగణం:** ఆంధ్రప్రదేశ్‌లోని తమ వ్యవస్థా ఆసుపత్రులకు డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ నిర్వహించిన నాణ్యత అంచనాలో ఎ+ గ్రేడ్ ప్రదానం చేసింది.




**డా రశ్మి కృష్ణమూర్తి:** ఆక్యులర్ ట్రామా సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన విడియో పోటీలో మొదటి బహుమతిని (యాంటీరియర్ సెగ్మెంట్ విభాగం) అందుకున్నారు.



**ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్:** పరిశోధనలో తన సాఫల్యాలు మరియు బోధనలో నైపుణ్యాలకు ఆయన మాతృ విద్యాసంస్థ బిట్స్ పిలానిచే 'విశిష్ట అడ్జంక్ట్ ప్రొఫెసర్'గా నియమితులయ్యారు.

## లైబీరియా ఐ సెంటర్ - ఒక సర్జన్ అనుభవం




లైబీరియా ప్రభుత్వం మరియు ఎల్విపిఇఐ మధ్య భాగస్వామ్యంతో 2017 సంవత్సరంలో లైబీరియా ఐ సెంటర్ ప్రారంభంతో లైబీరియా తన మొట్టమొదటి అత్యాధునిక నేత్ర సంరక్షణా సౌకర్యాన్ని అందుకున్నది. లైబీరియా మొన్రోవియాలోని జెఎఫ్‌కె మెమోరియల్ మెడికల్ సెంటర్లో ఉన్న ఈ కేంద్రం అత్యుత్తమ నాణ్యతగల సమగ్ర నేత్ర సంరక్షణా సేవలను అందజేస్తున్నది.

వైద్య కేంద్రంలో జనరల్ సర్జన్‌గా పనిచేస్తున్న డా ఫల్లా మోసెస్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరిస్తున్నారు: "కుడికంటిలో ఒక చిన్న మచ్చ కనబడటంతో నా కంటి సమస్య ప్రారంభం అయింది. అది ఒక మందమైన ప్లాస్టిక్ ద్వారా చూస్తున్నట్లు ఉండేది. నాకు శుక్లం, ఆ తరువాత గ్లకోమా ఉన్నదని నిర్ధారణ జరిగింది. నా ఎడమకంటి చూపు బాగానే ఉండటంతో, నేను ఒక సర్జన్‌గా పనిచేయడం కొనసాగించాను. కానీ, గ్లకోమా ఫలితం అంధత్వమని తెలిసి, అప్పటికే శుక్లం దృష్టి వైకల్యానికి దారితీస్తుండటంతో, నేను భయం చెందాను. ఒక రెండు శస్త్రచికిత్సలు (సందర్శక వైద్యులచే చేయబడ్డాయి), అనేక కంటి మందుచుక్కలు మరియు ఇంజెక్షన్ల తరువాతకూడా నా చూపు మరింత దిగజారసాగింది." పదకొండు ఏళ్ల తరువాత, లైబీరియా ఐ సెంటర్ తన సేవలను ప్రారంభించినప్పుడు కేంద్రంలో ఎల్విపిఇఐనుంచి వచ్చిన ఒక ఆఫ్థల్మాలజిస్ట్ డా మోసెస్‌కు శస్త్రచికిత్స చేసారు. "శస్త్రచికిత్స చాలా విజయవంతమయింది. ఆశ్చర్యకరంగా, శస్త్రచికిత్స అనంతరం నొప్పి లేదు. మెరుగైన చూపు నాకు మరింత యువ అనుభూతిని కలిగించింది. ఆఖరికి నా దృష్టిని రక్షించే యుద్ధాన్ని గెలవగలిగినందుకు నేను ఉపశమనం పొందాను." అంటూ ముగించారు డా మోసెస్.

## నూతన చొరవలు మరియు ఇతర వార్తలు




విజయవాడ ప్రాంగణంలో ఇప్పుడు ఒక ప్రత్యేక కంటి కాన్సర్ సౌకర్యం ఉన్నది. హిమ బిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్ షికాగోకు చెందిన శ్రీమతి రత్న తులసి మరియు డా బసవేశ్వరరావు యలమంచిలి సౌజన్యంతో ప్రారంభించబడింది. ఆంధ్రప్రదేశ్ (ఎపి) రాష్ట్రంలోని మొట్టమొదటి కంటి కాన్సర్ సౌకర్యాన్ని ఎపి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ గౌతమ్ సావంగ్ ప్రారంభించారు. ఇది సంరక్షణలోని అన్ని అంశాలు - రోగి సంరక్షణ, పునరావాసం, విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణలపై దృష్టి కేంద్రీకరిస్తుంది.




గ్లకోమా మరియు మధుమేహ సంబంధిత రెటినోపతివంటి క్లిష్టమైన కంటి స్థితుల పరీక్షకొరకు అత్యుత్తమ కంటి రోగనిర్ధారణ సౌకర్యాన్ని ద్వితీయశ్రేణి కేంద్రాల పరిధిలోనికి తీసుకురావడానికి ఒక సంచార కంటి రోగనిర్ధారణ వాన్ 'పశ్యంతు' అక్టోబర్ 2019లో ప్రారంభించబడింది. ప్రస్తుతం ఈ సేవ ఒడిషా మైనింగ్ కార్పోరేషన్ సౌజన్యంతో ఒడిషాలోని అన్ని నాలుగు ద్వితీయశ్రేణి కేంద్రాలలో మరియు ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్రాలలో ఐదింటిలో అందుబాటులో ఉన్నది. ఇప్పటివరకూ 3200కు పైగా ప్రజలు ప్రయోజనం పొందారు.

ప్రపంచ కెరాటోకోనస్ దినాన్ని పురస్కరించుకుని జాతీయ కెరాటోకోనస్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో కెరాటోకోనస్ గురించిన అవగాహనను పెంచడానికి మరియు అర్థంచేసుకోవడానికి ఒక ప్రత్యేక విస్తరణా వేదిక, ఇండియన్ కెరాటోకోనస్ ఫౌండేషన్ ప్రారంభించబడినది. పిల్లలలో మయోపియా (దగ్గర దృష్టి) గురించిన అవగాహన కలుగజేయడానికి మరియు 'తక్కువ స్క్రీన్ సమయం మరియు ఎక్కువ హరిత సమయం'ను ప్రోత్సహించడానికి బాలల దినోత్సవ వేడుకల సందర్భంగా ఒక ఇంటరాక్టివ్ మరియు సరదా సెషన్ నిర్వహించబడింది. జరుపుకున్న ఇతర ముఖ్య దినోత్సవాలలో ప్రపంచ ప్రీమెచ్యూర్ దినం మరియు ప్రపంచ మధుమేహ దినం ఉన్నాయి.

## శిక్షణ

స్టాండర్డ్ ఛార్టర్డ్-ఎల్విపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ 93 వెబినార్లను నిర్వహించింది. వీటిలో 8,213కి పైగా ట్రెయినీలు పాల్గొన్నారు. డక్రయాలజీ, ఐ జెనెటిక్స్, శిశువు దృష్టి అభివృద్ధి & అంచనాతోపాటు పీడియాట్రిక్ కార్నియా, కార్నియా మరియు యాంటీరియర్ సెగ్మెంట్, కాంటాక్ట్‌లెన్స్ వంటి ఆప్థల్మాలజీ మరియు ఆప్టోమెట్రీలోని కొన్ని చాలా సముచిత అంశాలలో వెబినార్లు నిర్వహించబడ్డాయి. రాబోయే నెలలలో విస్తృతమైన నేత్ర సంరక్షణా సిబ్బంది బృందానికి ఇటువంటి కేంద్రీకరించబడిన శిక్షణా కార్యక్రమాలను చేపడతారు.

## మీరు చూడగలిగినట్లే ఇతరులను ప్రపంచాన్ని చూడనివ్వండి



అనావశ్యక కార్నియల్ అంధత్వాన్ని నిర్మూలించాలనే మా ఉద్దేశ్యంలో అంతర్భాగమయిన మా కార్నియా దాతల కుటుంబాలకు మేము సర్వదా కృతజ్ఞులం. రుక్సానా హోర్వుడ్‌నుంచి ఈ యోగ్యతాపత్రం అందుకోవడం మా హృదయాలను కదిలించింది: "మా అమ్మ నా ప్రాణ స్నేహితురాలు, నా రెక్కల క్రింది గాలి. ఆమె నా తండ్రికి ఆత్మసహచరి. వారిద్దరూ 57 సంవత్సరాలు సహజీవనం చేసారు. వేరొకరు ప్రయోజనం పొందుతారని ఆవిడ తన కళ్ళను దానం చేయాలని ఎప్పుడూ అనుకునేవారు. ఆమె మరణించిన రోజు ఆమె రెండు కళ్ళనూ సేకరించడానికి ఎల్విపిఇఐ బృందం మా ఇంటికి మర్యాదపూర్వకంగా సందర్శించారు. మా అమ్మలో ఒక భాగం ఇంకా జీవించి ఉన్నదని, ఇతరులకు సహాయపడుతున్నదని తెలుసుకోవడం నిజంగా సంతోషకరంగా ఉన్నది. మేము అందుకున్న, అద్భుతమైన పదాలతో కూడిన ధన్యవాద పత్రం నా జీవితంలోని క్లిష్ట సమయంలో చాలా ఓదార్పునిచ్చింది. మీరందరూ చేస్తున్న అద్భుతమైన పని ఎన్నో జీవితాలలో ఒక గొప్ప మార్పును కలిగిస్తున్నది."

## ConnectCare

*Talk to your doctor from the comfort of your home*

మా కనెక్ట్ కేర్ యాప్‌తో ఇప్పుడు మీరు మీ ఇంటివద్దనుంచే సౌకర్యవంతంగా మీ డాక్టర్లతో మాట్లాడవచ్చు.




యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చెయ్యండి.

Available on the App Store

GET IT ON Google Play

## విరాళం ఇవ్వండి



అన్ని భద్రతా చర్యలు తీసుకుంటూ, క్లిష్టతతో సంబంధంలేకుండా మా సేవలలో 50% పైగా పేదవారికి ఉచితంగా అందించడం కొనసాగిస్తున్నాము. మీ మద్దతుతో మేము మరింత చేయగలము. విరాళానికి ఏ మొత్తమూ తక్కువ కాదు.

మా వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్లో విరాళం ఇవ్వడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చెయ్యండి.